
కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 20, అక్టోబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## డా.కావ్యచంద్‌కి ఫాక్స్ స్టోరీ మ్యాగజైన్ 100 అండర్ 40లో చోటు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

కావ్య హాస్పిటల్స్ సీఈఓ డా.కావ్యచంద్ యలమూడికి ఉత్తమ విద్యను అభ్యసించి కావ్య హాస్పిటల్స్ ఖమ్మం ద్వార ఎంతో మంది కి అత్యాధునిక వైద్యం అందిస్తునం దుకు కాను ఫాక్స్ స్టోరీ మ్యాగజైన్ 2023 నిర్వహించిన సర్వేలో టాప్ 100 అండర్ 40 – 2023 జాబిత లో తెలుగు రాష్ట్రాల నుండి చోటు దక్కడం విశేషం. కార్యక్ర మంలో కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్, ప్రసూన పారుపల్లి, సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.




# అభివృద్ధి, సంక్షేమం బాధ్యత నాదే..

- 24వ డివిజన్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఇక్కడ ప్రజల అభివృద్ధి సంక్షేమం నా బాధ్యత అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వా డ అజయ్ కుమార్ అన్నారు. గురువారం ఖమ్మం కార్పొరేషన్ 24వ డివిజన్ లో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మా టలు చెప్పే ప్రభుత్వం కాదు.. చేతల ప్రభు త్వం.. చెప్పింది చేసి చూపించిన ప్రభుత్వం అని అన్నారు. ఇక్కడ ఒక కార్పొరేటర్ కేవలం తమ స్వార్థం కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళ డం జరిగింది.. పోతే పోనీ.. పోయింది వ్యక్తి




మాత్రమే.. పార్టీ నాయకులు, కార్యకర్తలు మన తోనే ఉన్నారని వెల్లడించారు. ప్రజలకు అన్ని తెలుసని, ప్రజలు ఎవరితో ఉండాలి.. ఎవరు అభివృద్ధి చేస్తారు.. ఇప్పటి వరకు ఎవరు అభి వృద్ధి చేశారో అన్ని తెలుసని వ్యాఖ్యనించారు. ఖమ్మం నగరంలో గడచిన 9 ఏళ్లలో ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటికి కళ్యాణలక్ష్మీ/షాది ముభారక్ పథకాన్ని ప్రతి ఇంటికి తీసుకొచ్చి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి పేద కుటుంబానికి ఒక్కో వ్యక్తికి ఆరు కేజీల సన్న బియ్యం, కేసీఅర్ భీమా రూ.5 లక్షలు, ఆ రక్ష పథకం రూ.5 లక్షల నుండి రూ.15 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఖమ్మం నియోజక వర్గంలో అర్హులైన ప్రతి మిగతా 2లో..

## అధికారులు ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలి

- జిల్లా ఎన్నికల అధికారి వీపీ.గౌతమ్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్-అక్టోబర్ 19:

అధికారులు ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి, సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మధిర, పాలేరు నియోజకవర్గాల మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులకు పీవో, ఏపీవోల విధులపై చేపట్టిన శిక్షణ, అవగాహనా కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీవో, ఏపీవోలు పోలింగ్, పోలింగ్ మిగతా 2లో..





## ఇంటింటికీ సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం

- మదన్‌లాల్‌ను గెలిపించాలి
- మరల ముఖ్యమంత్రి కేసీఆర్
- వైరాలో ఎంపీ నామ, హెట్రో పార్థసారథి రెడ్డి

2

## కలెక్టరేట్‌లో రంగుల హరివిల్లు

- అకట్టుకున్న ముగ్గుల పోటీలు...
- అభినందించిన కలెక్టర్ గౌతమ్

ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 19-కెరటం న్యూస్

నూతన కలెక్టరేట్‌లో ప్రతిరోజూ వినూత్నంగా జరుపుకుంటున్న బతుకమ్మ వేడుకలు మూడోరోజు మహిళా ఉద్యోగులు సంబురంగా జరుపుకున్నారు. రాబోయే శాసనసభ సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ సంబరాల్లో ఎన్నికల భావనతో చేపట్టిన ముగ్గుల పోటీల్లో మహిళా ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికల సంబంధ లోగో, సి విజిల్, నినాదాలతో ఉద్యోగినులు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ముగ్గులను ఆసక్తిగా తిలకించి, పాల్గొన్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని అన్నారు. మిగతా 2లో..





# అభివృద్ధి, సంక్షేమం బాధ్యత నాదే..



(మొదటిపేజీ తరువాయి..)

ఒక్కరికీ గృహలక్ష్మీ పథకం, ప్రతి పేద వాడికి విద్యా వైద్య ను అందిస్తున్న ప్రభుత్వ కేసీఅర్ ప్రభుత్వమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంటికి అందించే బాధ్యత నాదే అని, మళ్ళీ నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ నాయకుడు రెహమాన్ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ లు మక్బూల్, దాదే అమృతమ్మ, నాయకుడు పిల్లి విజయ్ పాల్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సూరపనేని శేషగిరి బాబు, యూత్ అధ్యక్షుడు పేశెట్టి మనోహర్, మైనార్టీ నాయకుడు తాజ్ఉద్దీన్, యూత్ సెక్రటరీ అనిల్, యూత్ వైస్ ప్రెసిడెంట్ అస్లాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కదారి వెంకన్న, ఎస్సీ సెల్ సెక్రెటరీ చందు, నాయి బ్రాహ్మణ సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీ గాద శీను, డివిజన్ బీసీ సెల్ సెక్రెటరీ రేగళ్ల నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్ష, కార్యదర్శులు రామలక్ష్మి, నాగలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ కవిత, మైనార్టీ సెక్రటరీ అమీర్ పాషా తదితరులు ఉన్నారు.

# కలెక్టరేట్‌లో రంగుల హరివిల్లు

(మొదటిపేజీ తరువాయి..)

అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. సి విజిల్ ని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి డౌన్లోడ్ చేసుకోవాలని, యువత కు అవగాహన కల్పించి డౌన్లోడ్ చేయించాలని అన్నారు. డబ్బు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికతతో ఓటు వేయాలన్నారు. డబ్బు ప్రభావం లేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టే సామాజిక బాధ్యతను ప్రతిఒక్కరు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, డిఆర్డీఓ విద్యాచందన, డిడబ్ల్యూఓ సుమ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# అధికారులు ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

(మొదటిపేజీ తరువాయి..)

యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గి వుండాలన్నారు. పోలింగ్ యంత్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు-1, 2, 3 లు ఎన్నికల సందర్భంలో ఏ ఏ విధులు నిర్వర్తించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. మాక్ పోల్ పూర్తయ్యాక తప్పనిసరిగా క్లియర్ చేయాలన్నారు. బూత్ ఆక్రమణ, అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, క్యూ నిర్వహణ ఎలా చేయాలి, ఓటర్ల గుర్తింపు ఏ విధంగా చేపట్టాలి, ఓటింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓటింగ్ యంత్రాల సీలింగ్, ఎన్నికల పత్రాల సీలింగ్, చట్టబద్ధమైన ఫారాలు పూరింపులపై అవగాహన కల్గివుండాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సంఘం చే జారీచేసిన పీవో హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి, ఏ సమయంలో ఏం చేయాలి తూ.చ. తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రేయినర్లు శ్రీరామ్, మదన్ గోపాల్ లు పవర్ పాయిట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ అధికారుల విధులు, భాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఓటింగ్ యంత్రాలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం



వనం నాగయ్య, కెరటం న్యూస్

40 రోజుల కష్టపడి పనిచేయండి కారు గుర్తు పై మదన్ లాల్ గారు గెలుస్తున్నరు, మనం చూడాల్సింది కేసీఆర్ అభివృద్ధి సంక్షేమం చూడాలి, ప్రతి సంక్షేమ పథకం చూసి ప్రతి అక్క చెల్లెళ్లు అన్న తమ్ములు కారు గుర్తు కు ఓటు వేసి మదన్ లాల్‌ను గెలిపించాలి మూడో సారి ముఖ్యమంత్రి కావడం జరుగుతుంది అన్నారు. పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ వైరా నియోజకవర్గం లో ఉపయోగపడే మంచి పని చేస్తాను.వైరా నియోజక వర్గంకి ప్రత్యేకంగా జబ్ మేళ ఏర్పాటు చేస్తాను.అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్చిపోవద్దు,వైరా నియోజకవర్గం బీఆర్ యస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ను మర్చిపోవద్దు.మదన్ లాల్ ను బారి మేజర్టితో గేలపించాలి అన్నారు. మోసపురిత మటలు వారాంటి లేని గ్యారంటీ లను నమ్మకండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్యస్ మండ ల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర రావు,మద్దేల రవి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, ఎంపీపీ వేల్పుల పావని,జడ్పీటీసీ నంబురి కనకదుర్గ,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వనమా విశ్వేశ్వరావు,శీలం వెంకట్రామిరెడ్డి,జడ్పీ కో ఆప్షన్స్ సభ్యులు షేక్ లాల్ మహ్మద్,కౌన్సిలర్ లు దారేల్లి పవిత్ర కుమారి,డాక్టర్ కోటయ్య,తడికమల్ల నాగేశ్వరరావు,సాదం రామారావు,మాదినేని దుర్గా ప్రసాద్,కామినేని శ్రీనివాస్ రావు,కీలరి శ్రీనివాస్ రావు, మొరం పుడి బాబు,మొరంపుడి ప్రసాద్, యరమల సౌజన్య,మిట్టపల్లి సత్యం,షేక్ బీబా,అప్పాం సురేష్, ఏదునురి శ్రీనివాస్ రావు, మరికంటి శివ,మాహీళ అధ్యక్షురాలు సక్కుబాయి,తన్నీరు జ్యోతి,దోంతేబోయన గోపి,మేదరమెట్ల రాము, చల్లా మోహనరావు, మాచర్ల ఆదినారాయణ, గుజ్జర్లపుడి దేవ రాజు, పాముల వెంకటేశ్వర్లు, మొటపాతుల సురేష్, వల్లేపు రాము,దొడ్డపినేని రామారావు, దొంతేబోయన వెంకట నారాయణ, పణీతి సురేష్,యంద్రతి గోపాలరావు, ఇరుపర్శపు భాస్కర్‌రావు, ముల దుర్గా ప్రసాద్,మడుపల్లి క్రిష్ణా,వజినేపల్లి చక్రవర్తి,వెల్పుల నారయణ, బత్తుల లింగరావు, కొసురి రమ క్రిష్ణా,ఏలయ్య,సైదులు,తన్నీరు కిషోర్,పేరుగు ప్రసాద్, మనోహర్, దాసారి శ్రీనివాస్ రావు, నల్లగొండ నాని, బత్తుల వెంకటేష్, కరుకోండ బోస్, బత్తుల ఫణి, మేరుగు రత్న రాజు, రంగ సత్యనారాయణ, అనుమోలు సైదులు, మచర్ల శంకర్, నారపొగు కిరణ్, వీలాసాగరం నరేష్, తోటకూర వీర బాబు, మణీదిప్, రవి, వల్లేపు రాము పాల్గొన్నారు.



# లోకల్ ముద్దు నాన్‌లోకల్ వద్దు

- స్థానికుడైన నన్ను గెలిపించాలని అభ్యర్థన
- బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు



**దుమ్ముగూడెం, కెరటం న్యూస్-అక్టోబర్ 19 :**

నియోజకవర్గానికి స్థానికేతరుడైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గత ఎన్నికలలో గెలిపిస్తే భద్రాచలం నియోజకవర్గంని అభివృద్ధి చేయడంలో విఫలం అయ్యాడని త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఈ ప్రాంత ఆదివాసి బిడ్డనైన నన్ను గెలిపిస్తే నేను పుట్టి పెరిగిన ఈ ప్రాంతాన్ని ఈ గడ్డని మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని భద్రాచలం నియోజకవర్గ వీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా దుమ్మగూడెం మండలం మహాదేవపురం గ్రామంలో జరిగిన నియోజకవర్గం చర్చి పాస్టర్ల ఐక్యవేదిక లో ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌తో కలిసి డాక్టర్ వెంకట్రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికేతర అభ్యర్థిని ఒకసారి గెలిపించి నియోజకవర్గ ప్రజలు మోసపోయారని మరోసారి ఆ తప్పు చేయకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద మధ్య తరగతి వర్గాల ప్రజలను ఆదివాసి గిరిజలను ఎస్సీ సామాజిక వర్గాల ప్రజలను అభివృద్ధి వైపు నడిపిస్తున్న బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నైన నన్ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి జరిగేలా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు భద్రాచలం లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తే ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి వెన్నంటే ఉండి ఆదుకుంటానని హామీ ఇచ్చారు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు మాట్లాడుతూ గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఒక్క అవకాశం ఒక్క అవకాశం అంటూనే 60 ఏళ్లు పాలించిందని 60 ఏళ్లలో ముఖ్యమంత్రులు మంత్రులు ఎందరో మారినా తెలంగాణ గతి మారలేదని కేసీఆర్ నాయకత్వంలో పోరాడే సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఆయన ముఖ్యమంత్రిగా ఎన్నికైన క్షణం నుండి అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఇది తెలంగాణ ప్రజల విజయమని ఓటర్లు ఆలోచించి ఓటు వేయకపోతే పదివేలలో సాధించిన అభివృద్ధి అంతా మొటుమాయం చేసేవాళ్లు అధికారంలోకి వచ్చే ప్రమాదం ఉందని ఆయన గుర్తు చేశారు ఒక్క అవకాశం అడగడానికి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి ఉండాలని ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్ సంఘం నాయకులు ఉబ్బా యోహన్ చర్ల దుమ్ముగూడెం మండల అధ్యక్షులు పాస్టర్స్ తో పాటు.టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణమూర్తి వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు భద్రాచలం మండల అధ్యక్షులు అరికెల తిరుపతిరావు ఎంపీపీ లక్ష్మి జడ్పిటిసి తెల్లం సీతమ్మ దుమ్ముగూడెం మండలం కార్యదర్శి కణితి రాముడు , అధికార ప్రతినిధి జానీ ఎంపీటీసీలు , సర్పంచులు ఉప సర్పంచులు నాయకులు పాల్గొన్నారు

## డెంగ్యూతో జూనియర్ డాక్టర్

# గోడే సుమ మృతి

**కెరటం దుమ్ముగూడెం, కెరటం న్యూస్-అక్టోబర్ 19:**



వైద్య వృత్తిలో ఎదగాలని ఎన్నో ఆశలతో ఆశయాలతో ఆ వృత్తిలో తొలి అడుగులు వేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామానికి చెందిన గోడే సుమ (జూనియర్ డాక్టర్) డెంగ్యూ జ్వరం రూపంలో మృత్యువు ఆమెని ఆవహించి గురువారం మృతి చెందింది సుమ డి ఫార్మసీ పూర్తి చేసి ఇటీవలే జూనియర్ డాక్టర్ గా హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్పటల్లో చేరి విధులు నిర్వహిస్తుంది ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం సుమకి డెంగ్యూ పాజిటివ్ వచ్చింది ఈ క్రమంలో కుటుంబీకులు హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స చేస్తున్నారు గత రెండు రోజుల క్రితం నుండి తెల్ల రక్త కణాలు అత్యంత వేగంగా తగ్గిపోతుండగా ఈ క్రమంలో ఆరోగ్యం మరింత క్షీణించి గురువారం తెల్లవారుజాము గుండెపోటు కూడా రావడంతో సుమ మరణించింది సుమ తల్లిదండ్రులైన గోడే మోహన్ రావు దంపతులు వ్యవసాయ క కుటుంబం తమ పిల్లల నైన మంచి చదువులు చదివించి వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలని సుమ తల్లిదండ్రులు గత పది సంవత్సరాల క్రితమే పిల్లల చదువు నిమిత్తం హైదరాబాదు నగరానికి వెళ్లి స్థిరపడ్డారు అదే క్రమంలో పిల్లలను కూడా మంచి చదువులు చదివించే ప్రయత్నం చేస్తుండగా సుమ డి ఫార్మసీ పూర్తి చేసి జూనియర్ డాక్టర్ గా ఒక ప్రైవేటు హాస్పిటల్ విధులు నిర్వహిస్తుంది సుమకి మరో చెల్లి సోదరుడు ఉండగా వారు కూడా హైదరాబాదులోని ఉన్నత చదువులు చదువుతున్నారు పిల్లలు తమ కాళ్ళ మీద తాము నిలబడే పరిస్థితులు మెరుగుపడుతున్నాయనే క్రమంలో డెంగ్యూ జ్వరం రూపంలో సుమ మరణించడంతో ఆ కుటుంబం ఒక్కసారిగా విషాదంలో మునిగింది పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకుంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ వారిని ఉన్నత స్థాయిలో చూడాలని తపించిన తల్లిదండ్రులకు సుమా మృత్యు రూపంలో విధి వెంటాడింది తమ కూతురు వైద్య వృత్తిలో రాణించి తమ కుటుంబానికి అండగా నిలుస్తుంది అనుకున్న తరుణంలో సుమ మరణించడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు బంధువులు బోరుణ విలపించారు సుమా స్వగ్రామమైన సీతానగరంకు గురువారం మృతదేహాన్ని తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.



## వైఆర్‌కే ఆశయ సాధనకు

# కృషి చేద్దాం

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు

**ఖమ్మం, కెరటం న్యూస్-అక్టోబర్ 19:**

ప్రజా సమస్యల పరిష్కారంలో పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యులుగా అనేక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చిన మార్క్సిస్టు మేధావి డా? యలమంచిలి రాధాకృష్ణమూర్తి అని, ప్రజా హక్కులపై పోరాడి ఎమర్జెన్సీ కాలంలో అరెస్టు అయిన నిబద్ధత కలిగిన మార్క్సిస్టు అని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. డా? వై.ఆర్.కె. 10వ వర్ధంతి కార్యక్రమం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన సుందరయ్య భవనంలో సిపిఎం జరిగింది. ఈ సందర్భంగా డా? వై.ఆర్.కె. చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, డా?వై.ఆర్.కె. జిల్లాలో వైద్యులుగా తన జీవితం ప్రారంభించి కమ్యూనిస్టు నాయకుడిగా, మార్క్సిస్టు పార్టీ (సిపిఎం) లో రాష్ట్రస్థాయి నాయకుడిగా అనేక హోదాలలో పనిచేసి పార్టీకి ఎంతో సేవ చేశారని, పౌరహక్కుల ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, తన చివరి శ్వాస వరకు సిపిఎం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన దార్శనికుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బండి రమేష్, యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్, బండారు రమేష్, భూక్యా శ్రీనివాసరావు, బివికె మేనేజర్ వై.శ్రీనివాసరావు, మేరుగు రమణ, బండారు యాకయ్య, ఆఫీసు సిబ్బంది పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు గృహలక్ష్మి అమలుపై హైకోర్టు స్టే

**దుమ్ముగూడెం, కెరటం న్యూస్-అక్టోబర్ 19:**

షెడ్యూల్ ప్రాంతంలో భూమి పైన గిరిజనేతరులకు హక్కులు లేవని, గిరిజనేతరుల నుండి రక్షణగా గిరిజనుల కొరకు షెడ్యూలు ప్రాంతాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆదివాసి అభ్యున్నతి, సంరక్షణ, స్వయంపాలన, మనుడగ కొరకు ఆదివాసులు అనేక పోరాటాల ద్వారా ప్రత్యేక షెడ్యూల్ లు, చట్టాలు సాధించుకున్నారని, ముఖ్యంగా ఎల్ టి ఆర్, పేసా చట్టాలకు ఆదివాసీల రక్షణ లో ప్రత్యేక స్థానం వున్నాయని ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర నాయకులు కొర్స నరేష్‌లి అన్నారు. ఇటీవల షెడ్యుల్ ప్రాంతంలో గృహలక్ష్మి పథకం అమలు విషయంలో, అధికారులు సాధారణ ప్రాంతానికి విడుదల చేసిన జివోనే, షెడ్యూల్ ప్రాంతానికి అమలు అవుతాయని ప్రచారం చేస్తూ, ఏటువంటి హక్కులు లేని గిరిజనేతరులకు సైతం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక లబ్ధి చేకూరేలా జీవో.25 నూ రూపొందించారని , ఈ జీవోను బలవంతంగా ఆదివాసి ప్రాంతాల్లో అమలు చేసేలా , ముఖ్యంగా లబ్ధిదారుల ఎంపిక పెసా గ్రామ సభల ద్వారా జరగాల్సి ఉన్నప్పటికీ , అందుకు విరుద్ధంగా, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 73 సంవత్సరాలు పూర్తి అయినప్పటికి, కనీసం అధికారులకు కూడా షెడ్యూల్ ప్రాంత నిబంధనలపై అవగాహన లేకుండా జీవో ఇవ్వడమే కాకుండా , ఆట్టి జీవో లోపభూయిష్టంగా ఉన్నదని అధికారులకు అదివాసుల తరుపున ఆదివాసి సేన గా తెలియజేసినప్పటికీ , అధికారులు , ఈ విషయాలనూ పక్కకు పెట్టి, ముందుకు వెళ్లారని ఆయన తెలిపారు , ఈ విషయంలో గౌ హైకోర్టు ని ఆశ్రయించామని , గురువారం ఈ పిటిషన్ పై వాదనలు విన్న న్యాయస్థానం, వాదనలు అనంతరం , అసంబద్ధంగా, షెడ్యూల్ ప్రాంత రక్షణకు విరుద్ధంగా ఉన్నటువంటి జీవో.25 పైన షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనేతరుల విషయంలో స్టే ఉత్తర్వులు ఇవ్వడంతో పాటు, లబ్ధిదారులు ఎంపిక కూడా పెసా గ్రామసభ ద్వారా జరగాలని ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

- సమస్యలపై పోరాడే సీపీఎంని గెలిపించండి
- పార్టీ సీనియర్ నేత యలమంచి రవికుమార్ విజ్ఞప్తి

**దుమ్ముగూడెం, కెరటం న్యూస్-అక్టోబర్ 19 :**

తెలంగాణలో డి ఆర్ ఎస్ పార్టీకి పదేళ్లు అధికారం కట్టబెడితే తెలంగాణ రాష్ట్రానికి ప్రజలకు ఒరిగిందేమీ లేదని అభివృద్ధి శూన్యమని మాజీ డిసిసిబి చైర్మన్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్ ఆరోపించారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు చేస్తున్న సిపిఎం పార్టీ ని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు గురువారం సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ములకపాడులో కామ్రేడ్ షేక్ అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న యలమంచి రవికుమార్ మాట్లాడుతూ భద్రాచలం నియోజవర్గంని అభివృద్ధి చేసింది సిపిఎం పార్టీనే నాని ఆనాటి ఎమ్మెల్యేలు ముర్ల ఎర్రయ్య రెడ్డి, కుంజా బొజ్జి, సున్నం రాజయ్య లు నిరంతరం ప్రజల సమస్యలు తెలుసుకొని అనేక అభివృద్ధి పనులు చేశారని అన్నారు, భద్రాచలం ఉమ్మడి డివిజన్లో ముఖ్యంగా విద్య వైద్యం సాగునీరు త్రాగునీరు కరెంటు రోడ్లు మౌలిక వసతుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి పని చేయడంతో మారుమూల గ్రామాలలో సైతం అనేక వసతులు సమకూరేయని అన్నారు అనేక అభివృద్ధి పనులు ముందుండి పోరాడి సాధించిన చరిత్ర కమ్యూనిస్టుల దేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు టిఆర్ఎస్ పార్టీ మరో కొత్త పాలసీల పేరుతోటి మళ్లీ ఓటర్లను కొనుక్కోవాలని చూస్తుందని త్వరలో జరగనున్న ఎన్నికలలో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీనుబాబు, సర్పంచ్ మడి రాజేష్, సారంపల్లి త్రినాధరావు చుక్క గణేష్ రెడ్డి, బైరెడ్డి సతీష్, ముసలి రాంబాబు, వేణు, దల్లి సతీష్, బాబురావు, కర్రీ బుజ్జి, శంకర్ పాల్గొన్నారు.





# పొంగులేటి ప్రసాద్‌రెడ్డి విస్తృత పర్యటన



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గురువారం ఖమ్మం రూరల్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కస్నా తండాలో బానోతు వీరభద్రం, రంగమ్మ దంపతుల కుమారుడు వినోద్ కుమార్ వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రెడ్డిపల్లిలో ఓ శుభకార్యానికి హాజరై చిన్నారిని దీవించారు. అదేవిధంగా వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ఎంవీ.పాలెం, పల్లెగూడెం, రెడ్డి పల్లి తదితర గ్రామాల్లో పలువురు నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, గ్రామాల్లో ప్రజలకు వివరించి చైతన్యపరచాలని, హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, వై ఆర్ కే తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ వేడుకల్లో మల్లు నందిని

**చింతకాని, కెరటం న్యూస్**

చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క గ్రామ మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఆడిపాడారు ఈసందర్భంగా గ్రామ మహిళలు శాలువాతో ఘనంగా మల్లు నందినివిక్రమార్క ను సన్మానించారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 పథకాలు గురించి వివరించారు. వారితో పాటు చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల గోవిందా రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, నాగులవంచ సర్పంచ్ ఆలస్యం నాగమణి, ఆలస్యం బస్వయ్య కంచుమర్తి రామకృష్ణ, సీతంపేట సర్పంచ్ నారపోగు కొండలరావు, కొత్తపల్లి బస్వయ్య, సతీష్,వెంకట రావు,ముత్తినేని వెంకటేశ్వర్లు,కంభం వీరభద్రం గ్రామ శాఖ అధ్యక్షుడు పర్చగాని వెంకట రాములు, బిసి సెల్ అధ్యక్షుడు శ్యామకూరి రామారావు, మరీదు రామకృష్ణ, ఆత్మకూరి రవి కుమార్,బండి అప్పారావు,అరికొట్ల ఏసోబు, పర్చగాని బ్రహ్మం, పర్చగాని సీతయ్య, గుండ్ల రాంబాబు తదితరులు ఉన్నారు.





# యర్రగర్ల రామారావుని మర్యాద పూర్వకంగా కలిసిన మల్లు నందిని

**మధిర, కెరటం న్యూస్:**



గురువారం మధిర పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క గారు వారి కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్య యర్రగర్ల రామారావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది. వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కోన సుచిరత,మాజీ ఎంపిటిసి యన్నం రజని,కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతురావు,పారుపల్లి విజయకుమార్, మొండితోక సుధాకర్, దేవిశెట్టి రంగా, యన్నం కోటేశ్వరరావు,కర్నాటి రామారావు, చెరుకూరి నాగార్జున, బొలేద్దు రాజేంద్ర, ఆదిములం శ్రీనివాసరావు, మైలవరపు శ్రీలక్ష్మి, సిద్దంశెట్టి తేజ, బహాటపు శ్రీనివాస్ రాజు, బహాటపు వనజ, బాలాజీ, తలుపుల వెంకటేశ్వర్లు, కర్లపూడి వాసు,బొడ్డు నాగేశ్వరరావు, మోదుగు బాబు, షన్ను, వెంకట్, అంజేనేయులు, యడపంగి వాసు, గట్టిగుండ్ల రవి, గద్దల కిరణ్, దుబాసి యేసు తదితరులు ఉన్నారు.

# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

## – కాంగ్రెస్ నేత పరికపల్లి

**కొణిజర్ల, కెరటం న్యూస్**

కొణిజర్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద మునగాల సర్పంచ్ మాట్లాడుతూ వచ్చేది ఇందిరమ్మ రాజ్యమేనని ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ రాష్ట్రంగా మార్చి గిఫ్ట్ గా ఇస్తామని తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి సిద్ధమై ఉన్నారని హస్తం గుర్తు మీద ఓటు వేయడానికి ఎన్నికల సమయం ఎప్పుడు వస్తుందని ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా సైనికులు లా పనిచేసి తెలంగాణ రాష్ట్రంలో 100 సీట్లు పైగా కాంగ్రెస్ పార్టీకి గెలవ బోతుందని తెలిపారు కేసీఆర్ దుష్టపాల నకు ప్రజలు చరమగీతం పాడబోతున్నారని 9:30 సంవత్సరాల నియంత పాలన ముగిసిందని డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ప్రమాణ స్వీకారం చేయబోతుందని ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ప్రజలంతా సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొనిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరు శీను మరికంటి ఎల్లయ్య నరేంద్ర నాయుడు బండారు శ్రీను పది మల్ల నరేష్ కావూరి శీను కటుకూరి నరసింహారావు దొడ్డబాబు ఊటుకూరు రంజిత్ పాప కంటి చినబాబు పోనాటి బాబు తదితరులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ సభ ఏర్పాట్లు పరిశీలించిన
# ఎంపీ వద్దిరాజు

కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్

భద్రాద్రి కొత్తగూడెంలో వచ్చే నెల 5వ తేదీన బీఆర్ఎస్ "ప్రజా ఆశీర్వాద సభ"జరుగనుంది.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగే ఈ సభకు బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు హాజరై అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.ఈ భారీ బహిరంగ సభ ఏర్పాటు,నిర్వహణకు సంబంధించి రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంఛార్జి వద్దిరాజు రవిచంద్ర స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, హైదరాబాద్ నుంచి విచ్చేసిన బీఆర్ఎస్ ప్రముఖులు రాఘవ,అమృత్ చౌహాన్, సర్దార్ పుటం పురుషోత్తం కలిసి రావులతో గురువారం సాయంత్రం కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియం,ప్రగతి మైదానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే వనమాల వెంట జెడ్పీ వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, బీఆర్ఎస్ నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్నీ), పలువురు కౌన్సిలర్లు ఉన్నారు.అదేవిధంగా బీఆర్ఎస్ జిల్లా శాఖ కార్యాలయం తెలంగాణ భవన్ ను వారు సందర్శించారు.



## గిరిజనుల పేరుతో సమావేశం సిగ్గుచేటు
### - గిరిజన సంక్షేమ సంఘం నేత గుగులోత్ సురేష్ నాయక్

తిరుమలాయపాలేం, కెరటం న్యూస్

గిరిజనులపై పొంగులేటి శ్రీనివాసరెడ్డి అను చిత వ్యాఖ్యలు చేశారని బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన గిరిజన నాయకులు పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేయ డం సిగ్గుచేటు అని గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు అన్ని విధా లుగా అన్యాయం చేస్తున్నప్పుడు కళ్ళుండి చూ స్తుండీ పోయారు కానీ ఏ జాతికి ఏం చేయలేక పోయారని అన్ని రాజకీయ పార్టీలు రెడ్డిలకు టికెట్లను కేటాయిస్తుంటే వాళ్లకు జేజేలు కొడుతు జండాలు మోస్తున్నారే తప్ప మా జాతి టికెట్ ఎందుకు ఇవ్వరనీ,మాకు రావాల్సిన నిధులు ఏది మాకు కావలసిన హక్కుల ఏమని ప్రశ్నించలేని దద్దమ్మలు మీరు అని, ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గిరిజనులకు ఏదో అన్నారని హడావిడి చేసి గిరిజనులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తే మిమ్మల్ని గ్రామాల నుండి తరిమి కొడతామని, గిరిజన గ్రామాల్లో టిఆర్ఎస్ సర్పంచులు చేసిన అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకునే విధంగా త్వరలో అన్ని సమాచారాన్ని మీడియా ముందు కు ప్రవేశపెడతామని ఇంకోసారి గిరిజనుల ముసుగులో సమావేశం ఏర్పాటు చేసి గిరిజన ప్రజల్లో గందరగోళం నెలకొల్పా లనీ చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని మీ రాజకీయాలు మీరు చూసుకోవాలి కానీ జాతీ ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చూస్తు ఉరుకోమనీ, నాయకులు తమ స్వార్థం కోసం జాతిని ఉపయోగించు కోవాలనీ చూస్తే మీకు రాజకీయంగానే బుద్ధి చెప్పాల్సి వస్తుందని అన్నారు.

# తెల్లం వెంకట్రావుకు చర్చి పాస్టర్స్ మద్దతు



భద్రాచలం, కెరటం న్యూస్

దేశంలోని ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సర్వ మతాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారు. భద్రాచలం బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ని గెలిపించుకుంటామని పలువురు అన్నారు. పాస్టర్ సీతారాములు అధ్యక్షతన దుమ్ముగూడెం మండలం, మహాదేవపురం గ్రామంలో భద్రాచలం నియోజకవర్గం స్థాయి చర్చి పాస్టర్స్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్స్ ఐక్యవేదిక సభ్యులు మరియు దుమ్ముగూడెం మండలం అధ్యక్షులు అన్నే సత్యనారాయణ, ఎంపీపీ రేసు లక్ష్మి , జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ పరిరక్షణకు
# ప్రతి ఒక్కరూ ఉద్యమించాలి: కేవీపీఎస్

కెరటం న్యూస్-నేలకొండపల్లి:



భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపేట్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మనువాద సిద్ధాంతం నశించాలి, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే నినాదంతో భారత రాష్ట్రపతికి అందించే సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతం ముసుగులో దేశ ప్రజల మధ్య ఐక్యతను, విశ్వాసాలను మంటగలిపి, మనువాద సిద్ధాంతాన్ని బలవంతంగా రుద్దేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. భారత రాజ్యాంగ స్వేచ్ఛ, హక్కులు పౌరులకు దక్కకుండా ప్రజలను బానిసలుగా మార్చే అనాగరిక చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. కేంద్రంలో బిజెపి రెండవ సారి అధికారం చేపట్టిన తర్వాత అట్టడుగు వర్గాలుగా ఉన్న దళితులు, గిరిజనులు, మహిళలు, పేద ప్రజలపై నిత్యం దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ఆయా వర్గాలకు కల్పించిన హక్కులు ఏమాత్రం అమలు కావడం లేదని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన దళిత గిరిజనులు అనేక చోట్ల తీవ్ర వివక్షతకు గురవుతున్నారన్నారు. యూనివర్సిటీ విద్యాసంస్థలలో వివక్షతకు గురై అనేకమంది విద్యార్థులు, యువత ఆత్మ బలిదానాలకు గురికావడం ఆందోళన కలిగిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో దళిత గిరిజనులకు కేటాయించిన నిధులను వారి అభివృద్ధికి ఖర్చు చేయకుండా వేరే రంగాలకు దారి మళ్లించి ఆయా వర్గాల పట్ల తీవ్ర వివక్షతను ప్రదర్శిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. దళిత గిరిజన అట్టడుగు వర్గాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూపిస్తున్న వివక్షత, దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలంతా చైతన్యవంతం కావాలని, పేదలంతా ఐక్యంగా మనవాద సిద్ధాంతాన్ని తిప్పికొడుతూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని హక్కులను సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి పొట్టపింజర స్టాలిన్, కూరపాటి ప్రసాద్, పెదపాక భాస్కరరావు, భవాని, ఎల్లమ్మ, నిర్మల, తిరుపమ్మ, రేణుక, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి దొంగల హల్ చల్
### - అప్రమత్తమైన రైతులు -కారు వదిలి పరారైన దుండగులు

కెరటం న్యూస్-నేలకొండపల్లి:

మండలంలోని మోటాపురం గ్రామంలో కరెంటు దొంగలు బుధవారం రాత్రి హల్చల్ చేశారు. గ్రామంలోని లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ లోని రాగి వైర్ ను దొంగిలించేందుకు ప్రయత్నిస్తుండగా పసిగట్టిన గ్రామ రైతులు వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా వారు తీసుకొచ్చిన కారును వదిలి పరారయ్యారు. రాగి వైర్ ను దొంగిలించేందుకు దుండగులు తీసుకొచ్చిన టీఎస్07%+జీ%423 నెంబరు గల కారు, సెల్ ఫోన్ తో పటు వారు వెంట తెచ్చుకున్న సామాగ్రిని గ్రామ రైతులు స్వాధీనం చేసుకుని పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి, స్థానిక ఎస్సై సతీష్ గురువారం ఉదయం మోటాపురం చేరుకొని జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటువంటి వ్యక్తులు తారసపడినప్పుడు తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. రాత్రివేళ గ్రామాలలో గస్తీని ముమ్మరం చేయాలని ఆదేశించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముటాపురం, మల్లేపల్లి, రాజేశ్వరపురం రైతులు, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు ఇంటూరి అశోక్, తాళ్లూరి రవి, ఎలమద్ది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.